ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -329 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 4 మార్చి 2025



# గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపి

**తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

- తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, మిగతాది 2లో...



## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

**పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం**



విజయవాడ,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. మిగతాది 2లో...

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

**జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం**

**తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



చెన్నై,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్):లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మిగతాది 2లో...

## ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 10 వరకు నామినేషన్
- ఈ నెల 20న పోలింగ్
- అదేరోజు సాయంత్రం కౌంటింగ్




అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. మిగతాది 2లో...



## మూడు రాజధానులు ఆనాటి మా విధానం

**మండలిలో విపక్ష నేత బొత్స వెల్లడి**

అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్):మూడు రాజధానులే ఆనాటి తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు వైకాపా ప్రకటించింది. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మిగతాది 2లో...

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

## గిర్ వన్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ


2లో



## మండలిలో రుషికొండ రచ్చ



అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): శాసనమండలిలోనే బడ్జెట్ సమావేశాలు రాజకీయ రచ్చను రేపుతున్నాయి. మండలిలో వైసీపీ తరఫున లీడర్ ఆఫ్ అపోజిషన్ గా సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయన అధికార టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తనదైన అనుభవంతో ఇరుకున పెడుతున్నారు. ఇదిలా ఉంటే సోమవారం జరిగిన మండలి సమావేశంలోమిగతాది లో...

## త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీఎమ్మెల్యే...

- పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్
- మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు
- జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ
- మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం


2లో

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

**: కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి**

- కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి
- ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి


2లో

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

## : కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు.కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపు పైనా చర్చించినట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలిమెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# మూడు రాజధానులు ఆనాటి మా విధానం

(మొదటి పేజి తరువాయి)

మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స.. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు. శాసన మండలిలో ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాడీవేడి సంవాదం సాగింది.'మంత్రి అచ్చెన్నాయుడు నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. సుదీర్ఘ రాజకీయాలు చేసిన అనుభవం నాకు ఉందని అచ్చెన్నాయుడికి తెలుసు. మేం గాలికి వచ్చామని మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం. ఆయన తన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని అన్నారు. 2014 - 19 ఇళ్లు కట్టిన వారికి మా ప్రభుత్వ హయాంలో బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం. అర్హులైన లబ్దిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చాం. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదు. కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇవ్వలేదని చెప్పటం సరికాదు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చింది. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

## బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ

## ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ

అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా ఏ పి

(మొదటి పేజి తరువాయి)

ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు.

ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

**లక్ష్యానికి తొలి అడుగు ఇది**

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ 2024 కింద 160 గెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు.

"గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్నో వనరులు...వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

(మొదటి పేజి తరువాయి)

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ పక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి.

ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు.

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ పక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు పక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన - గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

గాంధీనగర్,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ



ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గోనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం.

ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీఎమ్మెల్యే...

## పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్



అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్):

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు.

రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు.

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజి తరువాయి)

ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరపున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మిగిలిన మూడు సీట్లను వివిధ సామాజికవర్గాలకు ఇచ్చే అవకాశం ఉంది. సంఖ్యాబలం లేని వైసీపీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం కూడా దక్కే అవకాశం లేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ వనితా రాణిని ఈసీ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఈరోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

## నరసరావుపేట కోర్టు ఆదేశాలు



నరసరావుపేట,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్): సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా









**కర్నూలు ప్రతినిధి మార్చి 03(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు..గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అంతకు ముందు "ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసి, కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా అధికారులు కూడా సంతకాలు చేశారు..

# ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంఘ కాపరుల ప్రార్థన సదస్సు





**కర్నూలు ప్రతినిధి మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా సంఘకాపరుల ప్రార్థన సదస్సును నగరంలోని ఉద్యోగ నగర్ లో ఉన్న మిలీయన్ బాప్టిస్టు చర్చ్ నందు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి కర్నూలు జిల్లాలోని సంఘ కాపరులు అందరూ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెవ. డాక్టర్. కే.జె. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈసమావేశంలో కర్నూలు జిల్లా పాస్టర్ల నూతన కమిటీ ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు రెవ. పీ. హాజయేలు,ఉపాధ్యక్షుడు సదానందం, కార్యదర్శి వీ. జాన్ సామేల్, పబ్లిసిటీ కన్వీనర్ రవికుమార్ ను నియమించారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులను ముఖ్య అతిథులు సన్మానించారు. ఈసందర్భంగా జీవన్ కుమార్ మాట్లాడుతూ పాస్టర్లకు కూటమి ప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపారు. గౌరవ వేతనం కొరకు కొత్తగా పాస్టర్లకు అవకాశం కల్పించాలని కోరారు. కే.జె. విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులకు స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని అదేవిధంగా ప్రార్థన మందిరాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో పబ్లిసిటీ కన్వీనర్ రవికుమార్ పాల్గొన్నారు.

# దేవనకొండ మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం...

## తాసిల్దార్ కార్యాలయంలో బైఠాయించిన సిపిఎం నాయకులు





దేవనకొండ మార్చి 03 (రిపబ్లిక్ న్యూస్) :
దేవనకొండ మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి పై సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, మా మహబూబ్ బాషా లు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామానికి చెందిన మాభాష అనే రైతుకు 381/1 లో 7 ఎకరాలు వ్యవసాయ పొలము లో 27 సెంట్లు హంద్రీనీవా కాలువ కింద పోయిందని, అయితే మిగిలిన 6 ఎకరాల 63 సెంట్లు పట్టాదారు పాసు బుక్కులో ఎక్కించాల్సి ఉండగా రీసర్వే పేరుతో 6 ఎకరాల 30 సెంట్లు మాత్రమే రెవెన్యూ రికార్డులో ఉందన్నారు. ఇంకా 33 సెంట్లు రావాల్సి ఉందని, 33 సెంట్లు మరో రైతుకు ఎక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 382–%ూ% సర్వే నెంబర్ లో 1.50 ఎకరాలకు గాను 50 సెంట్లు హంద్రీనీవా కాలువ లోకి వెళ్లిందని 50 సెంట్లు పరిహారం ఇవ్వకుండానే ఆన్లైన్ రికార్డులో తొలగించారని ఇది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమని విమర్శించారు. రెవిన్యూ కార్యాలయం చుట్టూ పలుమార్లు ప్రదక్షణలు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించ లేదన్నారు. సర్వేయర్, విఆర్ఓ నిర్లక్ష్యంతోనే రైతుకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. కార్యాలయంలో బైఠాయించిన సిపిఎం నాయకులతో జూనియర్ మల్లికార్జున కలుగజేసుకొని సమస్యను మంగళవారం పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.

# ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం

## : మంత్రి నారా లోకేశ్



అమరావతి,మార్చి03:(రిపబ్లిక్ న్యూస్):
అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జీవో 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి, దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జీవో 117 దుష్ఫలితాల గురించి అనేక మంది నాయకులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు. 2024 నివేదిక నైపుణ్యాలలో క్షీణతను తెలియజేస్తుంది. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్–3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2021–22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్య శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ. గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీసీబీఎస్ఈ, ఐబీల పేరుతో హడావిడి చేశారు. సీబీఎస్ఈ విధానం ప్రవేశపెట్టిన పాఠశాలల విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఐబీ నివేదిక పేరుతోనే రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లోని కార్యాలయాలు , పరిసరాలు పరిశుభ్రముగా ఉంచాలి

## జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ...





కర్నూలు ప్రతినిధి,మార్చి0 3:(రిపబ్లిక్ న్యూస్): కలెక్టరేట్ లోని కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయ సముదాయం లోని కార్యాలయాల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కోరారు.సోమవారం సాయంకాలం డిఆర్ఓ ఛాంబర్ లో కలెక్టరేట్ లోని కార్యాలయాల అధికారుల సమావేశం నిర్వహించి అన్ని కార్యాలయాలలో ఫైల్స్ దుమ్ము – ధూళి , బూజు లేకుండా చూసుకోవాలని అందుకు కార్యాలయంలోని అటెండర్ లను బాధ్యులుగా చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు కార్యాలయాల వెలుపల కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులలో ఉన్న కార్యాలయాల కిటికీ ల నుండి చెత్త బయటకి వేస్తున్నట్లు తెలుస్తున్నది , కార్యాలయాల అధికారులు ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని క్యాంటీన్ నిర్వా హకులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు జంతువులను ఆకర్షించే విధంగా తినుబండారాలు పడవే యరాదని ఆ విధంగా చేయనిచో వారిని ఖాళీ చేయించవలసి వస్తుందని హెచ్చరించారు.కలెక్టర్ కార్యాలయాల సముదాయం ను పరిశుభ్రంగా ఉంచే సూచనలు తెలుపు సైన్ బోర్డులు మరియు అవసరమైన ప్రదేశాలలో డస్ట్ బిన్ ల ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరేట్ ఏవో జయశ్రీ ని ఆదేశించారు.ఈ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిపిఓ భాస్కర్, డి సి ఓ రామాంజనేయులు ,డి ఆర్ డి ఎ పిడి వెంకటరమణయ్య, కలెక్టరేట్ ఏవో జయశ్రీ , ఇతర కార్యాలయాలు పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ మీడియా కన్వీనర్ గా భాను ప్రకాష్ నియామకం



**కర్నూలు ప్రతినిధి మార్చి 03(రిపబ్లిక్ న్యూస్)**
విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర సమావేశాలు ఈనెల మార్చి 1,2 తేదీల్లో నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగుతూ ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలో రాష్ట్ర,జిల్లా, కార్యయకర్తల మార్పులు చేర్పులు , నూతన బాధ్యతలు ఇవ్వడం సర్వ సాధారణం ఈ సందర్భంగా కర్నూలు జిల్లా లో జిల్లా కార్యదర్శిగా ఉన్న మాళిగి భానుప్రకాష్ ఇంకా పై విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు అలాగే ఈపూరి లక్ష్మి రాష్ట్ర దుర్గా వాహిని కన్వీనర్ గా,రాష్ట్ర మాతృశక్తి కో %–% కన్వీనర్ గా జంపాల రాధిక, విశేష సంపర్క విభాగ్ కన్వీనర్ గా నీలి నరసింహ, జిల్లా కార్యదర్శి గా ఈపూరి నాగరాజు , జిల్లా బజరంగ్ దళ్ గోరక్షా ప్రముఖ్ పరశురామ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారని రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వర రావు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ :- సి అనిల్ కుమార్




**కర్నూలు, ప్రతినిధి మార్చి 03 (రిపబ్లిక్ న్యూస్)**
కూటమి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను విస్మరిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలక అనిల్ కుమార్ గారు విమర్శించారు. ఆదివారం రాత్రి ప్రైవేట్ కార్యక్రమానికి కర్నూలు నగరానికి విచ్చేసిన ఆయన కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా అనిల్ కుమార్ కి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న సాదరంగా ఆహ్వానించి శాలువతో, పూలమాలతో సన్మానించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి నేడు వాటిని తుంగలో తొక్కారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, తల్లికి వందనం కింద బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15000, మొదలగు పథకాలను వెంటనే అమలు చేయాలని, దళితులకు బడ్జెట్లో కేటాయించిన నిధులు సరిపోవని అదనంగా నిధులు దళితుల సంక్షేమానికి కేటాయించాలని, రంజాన్ నెల సందర్భంగా కుల మతాలకు అతీతంగా కార్డుదారులకు అందరికీ రంజాన్ తోఫా అందించాలని అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, బి సుబ్రహ్మణ్యం మొదలగువారు పాల్గొన్నారు

# బడ్జెట్ కేటాయింపులు అద్భుతం

## అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట: మంత్రి అనగాని



అమరావతి,ఫిబ్రవరి28:కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బ్జడెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బ్జడెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి సబ్ ఎ÷–లాన్ ద్వారా బ్జడెట్‌లో పెద్ద పీట వేశారని... అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని మంత్రి అనగాని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ఆరోగ్యశాఖకు బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని.. మొత్తం బ్జడెట్‌లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారని చెప్పారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే.. వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బ్జడెట్‌లో కేటాయింపులు చేశారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## అర్హులైన బీసీలకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళ భాయ్ డిమాండ్**



**కర్నూలు ప్రతినిధి మార్చి 03 (రిపబ్లిక్ న్యూస్)**
బీసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న బ్యాంకు రుణాలు కొందరు అధికారుల తీరుతో లబ్ధిదారులకు రావడం లేదని అఖిల భారత బీసీ రిజర్వేషన్ పోరాట సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళా భాయ్ తెలిపారు. బ్యాంకు రుణం కోసం ఓ బ్యాంకు కు వెళ్లగా తనకు ఇవ్వమని అధికారులు చెప్పారని చంద్రకళా భాయ్ తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న బీసీలకు బ్యాంకులో లోను ఎందుకు ఇవ్వడం లేదని ఆమె అధికారులను ఆమె ప్రశ్నించారు. ఈవిషయంలో చంద్రకళా భాయ్ పోలీసు అధికారులకు వినతి పత్రం అందజేశారు. అర్హులైన వారికి బ్యాంకు లో రుణాలు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తానని ఆమె తెలిపారు.

## ఎఐ ను ఉపయోగించి డి, ఎన్,ఏ,అనాలసిస్ చేసి ఎన్నో రకాల జబ్బులను ముందే పసిగట్టవచ్చు

**-సాయి సతీష్.**




**పాణ్యం ప్రతినిధి, మార్చి3,ప్రజా రిపబ్లిక్ న్యూస్:**
స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ కు సంబధించిన ఎన్ఎల్పి అండ్ సీఎన్ఎన్ అనే అంశాలపై మూడు రోజుల వర్క్ షాప్ ను డిపార్ట్మెంట్ అఫ్ ఏఐఎంఎల్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ పైన పట్టు సాధించమే కాకుండా , అకాడమిక్ ఓరియెంటెడ్ మినీ ప్రాజెక్ట్ అండ్ మేజర్ ప్రొడక్ట్స్ చేసుకోవచ్చు అని తెలిపారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిధిగా మరియు రిసోర్స్ పర్సన్ గా, ఫౌండర్ అండ్ సీఈఓ ఆఫ్ ఇండియన్ సర్వర్స్ అయిన సాయి సతీష్ , మాట్లాడుతూ ఎఐ అంటే హ్యూమన్ ఇంటలిజెన్స్ ను మిమిక్ చేయడం అని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎఐ వల్ల న్యూ జాబ్స్ క్రియేట్ అవుతాయి అని చెబుతూ, ఎఐ ను ఉపయోగించి డిఎన్ఏ అనాలసిస్ చేసి ఎన్నో రకాల రోగాలను ముందే పసిగట్టొచ్చు అని చెప్పారు. రాబోయే పది సంవత్సరాలలో ప్రతి మనిషికి ఒక రోబోను తమ పర్సనల్ అసిస్టెంట్ గా నియమించు కొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి జె.డేవిడ్ సుకీర్తి కుమార్, కోఆర్డినేటర్ సి . వెంకటస్వామి, డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ మరియు రెండొవ సంవత్సరానికి మరియు మూడోవ సంవత్సరానికి చెందిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు - ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**







**కర్నూలు ప్రతినిధి మార్చి03(రిపబ్లిక్ న్యూస్)**
నగర పరిధిలో వివిధ కాలనీలకు సంబంధించి వచ్చే వినతులను సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని, ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ అయిన ప్రైవేటు క్లాప్ ఆటోల స్థానంలో 100 ప్రభుత్వ మినీ వాహనాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

**8 నుండి 18 నెల బకాయి జీతాలను వెంటనే చెల్లించి.పస్తులు ఉంటున్న క్లాప్ ఆటో డ్రైవర్లను,సూపర్వైజర్ల ఉపాధి కాపాడాలి**






**కర్నూలు ప్రతినిధి మార్చి 03 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రైవేటు కాంట్రాక్టర్ రెడ్డి ఏజెన్సీ కి చెందిన 90 క్లాప్ ఆటోలను ఫైనాన్స్ సంస్థలు సీజ్ చేయడం, 20 మున్సిపల్ వాహనాలు మరమ్మతులకు గురికావడం వల్ల గత పది రోజులుగా చెత్తను చేరవేసే వాహనాల కొరత ఏర్పడి రోడ్ల పైన, కాలువల్లో,ఖాళీ ప్లాట్లలో చెత్త పేర్కొనిపోయి దుర్వాసన దోమల బెడదతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రభుత్వ వెంటనే స్పందించి 100 మినీ వాహనాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని క్లబ్ ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎస్ అన్వర్ భాష, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు టి మద్దిలేటి,ఎం సుమలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. ఈ ధర్నాలో స్వచ్ఛంద సంస్థలు, క్లాప్ ఆటో కార్మికులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి ఎస్ రమణ గౌడ్ అధ్యక్షుడు వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒప్పందం చేసుకున్న కాంట్రాక్టర్ రెడ్డి ఏజెన్సీ బకాయిలు చెల్లించనందున టాటా ఫైనాన్స్, ఎస్బిఐ 90 వాహనాలను సీజ్ చేశారని, మరో 20 మున్సిపల్ వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో పది రోజులుగా నగరంలో ఎక్కడ చూసినా రోడ్ల పైన కాలి ప్లాట్లలో మురికి కాలువల్లో చెత్త పేరుకొని పోయి..దుర్వాసన దోమల బెడదతో ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని తెలిపారు. దీనికి తోడు ఎక్కడి పడితే అక్కడ చెత్తను,ప్లాస్టిక్ పేపర్లను తగలబెట్టడం వల్ల కాలుష్యం పెరిగి నగర ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రంజాన్ నెల ప్రారంభమైనందున దుర్వాసనకు ఒక్క పొద్దున్న మైనార్టీలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రైవేటు వాహనాల స్థానంలో 100 ప్రభుత్వ మినీ వాహనాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని,కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. నగరపాలక సంస్థ క్లాప్ డ్రైవర్ల సంఘం నాయకులు ఎస్ షఫీ వై గురు శేఖర్, సూపర్వైజర్లు కే అయ్య స్వామి, వి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 8 నుండి 18 నెలల జీతాలు రాక పస్తులు ఉంటున్నామనీ, రెడ్డి ఏజెన్సీ పిఎఫ్ ఈఎస్ఐ కూడా సక్రమంగా చెల్లించలేదని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బకాయి జీతాలు ఇప్పించడంతోపాటు మా ఉపాధిని కాపాడాలని కోరారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ రాజేష్, ఎస్ మద్దిలేటి ఎండి యూనుస్, కే మధుసూదన్ ఎం విజయ్ కుమార్ మహమ్మద్ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో

# "మహిళా సాధికారత వారోత్సవాలు"

## ఘనంగా నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు

**నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో యోగ కార్యక్రమం నిర్వహణ**
**జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు**





**నంద్యాల క్రైం, మార్చి 3, (రిపబ్లిక్ న్యూస్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద.జాలళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో మార్చి 3 న సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యలయం మైదానంలో యోగ కార్యక్రమం నిర్వహించారు.అంతేకాక జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో మహిళలకు పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా "యోగ" శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పించేందుకు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యోగా, మెడిటేషన్ అనేవి భారతీయ సంస్కృతిలో ఒక భాగమని, ఇవి మన శరీరం, మనస్సులను సమతుల్యం చేస్తాయని, వీటిని అభ్యసించడం ద్వారా మానసిక వత్తిడిని జయించ గలుగుతామని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, యోగా అభ్యాసం ద్వారా మనం పొందే ఉపయోగాలు అనేకమని, ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో యోగాసనాలు గురించి తెలుసుకొని వాటిని ఆచరించాలని పోలీసు అధికారులు సూచించారు.

# పకడ్బందీగా రీ సర్వే .. క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా



శివ నంది, కృష్ణ నంది క్షేత్రాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

బండి ఆత్మకూరు,మార్చి 3, (రిపబ్లిక్ న్యూస్ ):-
మండల పరిధిలోని కడమల కాలువ గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం ఆమె క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడ జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు. అక్కడి సిబ్బందితో వివరాలడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రి సర్వే ఏలాంటి తప్పులు తడకగా కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. క్షేత్రస్థాయికి రైతులను పిలిచి కొలతలు వేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### ప్రేమ చెరువు 50 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైందని రైతుల ఫిర్యాదు

రీ సర్వే తనిఖీ కోసం వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియాకు కడమల కాలువ గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. గ్రామానికి చెందిన ప్రేమ చెరువు సుమారు 50 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైందని ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో చెరువు సరిహద్దులు గుర్తించాలని వారు విన్నవించారు. ఆక్రమణదారుల నుంచి చెరువు కాపాడాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్కు విన్నవించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రేమ చెరువు సరిహద్దులు గుర్తించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా కడమల కాల్వ గ్రామంలోని శివ నంది క్షేత్రం, విష్ణు నందీశ్వర దేవస్థానం కృష్ణానది క్షేత్రంలోలో స్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయా క్షేత్రాల విశిష్టతను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పూజల అనంతరం వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, మండల సర్వేయర్ పర్వీన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు భరద్వాజ శర్మ, సుబ్బ లక్ష్మయ్య, మదన భూపాల్ నాయుడు, వెంకటాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంక్‌లతో కర్నూల్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థుల ప్రతిభ




**కర్నూలు ప్రతినిధి మార్చి 0 3 రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న వైద్యులు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన పి.జి చివరి సంవత్సరం ఫలితాలలో కర్నూల్ మెడికల్ కాలేజీ పీ.జి విద్యార్థులు వివిధ డిపార్ట్మెంట్స్ నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరచడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ ఆయా విభాగాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను, విభాగాధిపతులను, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఇలా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం ద్వారా కాలేజీ పేరును కొనసాగించినట్లు అవుతుందని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యూ.జీ., పి. జీ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఇదే విధంగా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. జనరల్ సర్జరీ విభాగం లో డా. విష్ణు శేఖర్ రెడ్డి ( స్టేట్ ఫస్ట్ ర్యాంకు),డా. తేజేశ్వర్ రెడ్డి ( స్టేట్ సెకండ్ ర్యాంక్) డా. శివ నాగ జ్యోతి(స్టేట్ థర్డ్ ర్యాంక్) లు సాధించగా ఫోరెన్సిక్ మెడిసిన్ ,టాక్సికాలజీ విభాగం లో డా. అభినయ్( స్టేట్ ఫస్ట్ ర్యాంక్), మైక్రోబయాలజీ విభాగములో డా. వైష్ణవీ (స్టేట్ సెకండ్ ర్యాంక్), పెథాలజీ విభాగంలో డా.హిమ బిందు (స్టేట్ ఫస్ట్ ర్యాంక్ - థియరీ), ఆనాటమీ విభాగం లో డా.జోసిలిన్ పొనుగూరి (స్టేట్ 3rd ర్యాంక్), ఫార్మకాలజీ విభాగం లో డా. శివ రంజని (థియరీ - స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ), కమ్యూనిటీ మెడిసిన్ విభాగం లో డా. అయేషా,(స్టేట్ 4th ర్యాంక్) డా.హారిక (స్టేట్ 4th ర్యాంక్) లు సాధించారు.

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేంత వరకు పోరాటం చేస్తాం. : సుభాష్ చంద్రబోస్




**కర్నూలు ప్రతినిధి మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్):** వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని వీఆర్పీఎస్ (వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి) ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. గత వైసీపీ, తెలుగు దేశం పార్టీ హాయంలో వాల్మీకులను ఎస్టీ లుగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్ర బోస్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దళితులకు న్యాయం చేయాలి

## ఎమ్మార్పీఎస్ఎస్ రమేష్ డిమాండ్




కర్నూలు ప్రతినిధి మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్)
దళితులకు కేటాయించిన భూములను అక్రమంగా ఇతరులకు ఆన్ లైన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మర్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కర్నూలు జిల్లా క్రిష్టగిరి మండలం మదాపురం గ్రామంలో పదమూడు మంది కి 43 ఎకరాలు ప్రభుత్వం భూమి కేటాయిస్తే క్రిష్టగిరి తహసీల్దార్ ఆభుమిని ఇతరుల పేరుతో ఆన్ లైన్ చేశారని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్ తెలిపారు. ఈవిషయంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించిన తహసీల్దార్ ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. దళితులు వారికి కేటాయించిన భూమిలోకి వెళితే దాడులు చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు గురు రాజ స్కూల్ విద్యార్థి



నంద్యాల మార్చి 3( రిపబ్లిక్ న్యూస్) :
కృష్ణా జిల్లా కంచికచర్లలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సత్తా చాటిన గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి జాతీయస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈనెల 1, 2వ తేదీలలో కృష్ణాజిల్లా కంచికచర్ల లో 11వ ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. అండర్ - 14 సబ్ జూనియర్ విభాగంలో నంద్యాల గురురాజా పాఠశాల విద్యార్థి ఓజో రంగసాయి సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ఓజో రంగ సాయిని పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి ఓజో రంగసాయి రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. మార్చి నెల 27, 28, 29 తేదీలలో ఒరిస్సాలోని కటక్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి పాఠశాలకు నంద్యాల ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థి ఓజో రంగసాయి జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా శిక్షణ ఇచ్చిన కోచ్ ను అభినందించారు.

# "రక్తదాన ప్రధాత, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షులు కు ఘనంగా సన్మానం...

**ఇలాంటి సామాజిక సేవకులు సమాజానికి అవసరం!**

**- జాతీయ, రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్.**






కర్నూలు ప్రతినిధి మార్చి 03 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లా లోని అర్ అర్ రెసిడెన్స్ (రాజ భోజనం) హెూటల్ లో జనసేన పార్టీ పాణ్యం నియోజకవర్గ ఇంచార్జి, జనసేన పార్టీ సమన్వయ కర్త, జిల్లా "చిరంజీవి యువత " అధ్యక్షుడు చింతా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా "చిరంజీవి యువత ఆత్మీయ సమావేశం" జరిగింది, ఈ కార్యక్రమంలో రక్తదాన ప్రదాత, ఎన్నో మార్లు రక్తదానం చేసిన ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు గారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రముఖ నాయకులు తాతాంశెట్టి నాగేంద్ర, సుంకర శ్రీనివాసులు, వీరమహిళల అకెపాటి సుభాషిని, జాతీయ "చిరంజీవి యువత" అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, రాష్ట్ర "చిరంజీవి యువత" అధ్యక్షుడు భవాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు, తదనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 14న "జనసేన పార్టీ" ఆవిర్భావ దినోత్సవాన్ని అలాగే 24న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా సన్మానించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ రెండు దినోత్సవాలు మన మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ కు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు పండగ లాంటివని కావున పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ నా జన్మ మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ కోసం అంకితమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు,



వివిధ జిల్లాల నుంచి మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 24,25న దేశ వ్యాప్త సమ్మె

## యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కర్నూలు జిల్లా కన్వీనర్ ఈ.నాగరాజు, ఏఐబిఈఏ జనరల్ సెక్రటరి శివకృష్ణ



**కర్నూలు, ప్రతినిధి మార్చి 03(రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల బ్యాంకు ఉద్యోగులపై పని భారం పెరిగిందని, దీంతో శారీరకంగా%ా% మానసికంగా ఒత్తిడికి గురవుత ఆత్మహత్య చేసుకుంటున్నారని, వెంటనే బ్యాంకింగ్? రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్? చేశారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కర్నూలు జిల్లా కన్వీనర్? ఈ.నాగరాజు, శి ఏఐబిఈఏ జనరల్? సెక్రటరి శివకృష్ణ . ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. బ్యాంకింగ్? రంగంలో పదేళ్లుగా ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఐదు రోజులు మాత్రమే పని దినాలు కల్పించాలని డిమాండ్? చేస్తూ సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఢిల్లీలోని జంతర్? మంతర్? వద్ద ధర్నా నిర్వహించనున్నామని ఇందుకు ఢిల్లీ బయలుదేరినట్లు వారు స్పష్టం చేశారు. అక్కడ ధర్నా అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మరియు ఆ శాఖ కార్యదర్శులకు మెమోరాండం ఇస్తామని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కర్నూలు జిల్లా కన్వీనర్? ఈ.నాగరాజు, ఏఐబిఈఏ జనరల్? సెక్రటరి శివకృష్ణ వెల్లడించారు.

**డిమాండ్స్ ఇవి**

1.బ్యాంకుల్లో సరిపడ ఉద్యోగ నియామకాలని అన్నీ క్యాడర్ ల్లో కలిపించాలి
2.తాత్కాలిక ఉద్యగులను రెగ్యులరైజ్ చేయాలి.
3.వారం లో 5 రోజుల పనిదినాలు ఇవ్వాలి (శని, ఆదివారం సెలవు ఇవ్వాలి )
4.కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఉద్యగ వ్యతిరేక ఆదేశాలు రద్దు చేసుకోవాలి.
5.12 వ వేతన ఒప్పంద లో మిగిలిపోయిన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి.
6.కేంద్రం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రాట్యుటీ రూ. 25లక్షలు పెంచి ఆదాయ పన్ను తీసేయాలి.
7.IDBI బ్యాంకు ప్రైవేట్ చేయరాదు.
8.బ్యాంకు ల్లో అవుట్ సోర్స్ ఉద్యగాల నియామకాలు వ్యతిరేకిస్తాం
9.బ్యాంకు ఉద్యోగుల పై జరుగుతున్న దాడులని వ్యతిరేకిస్తాము.

# సమయపాలన అధికార దుర్వినియోగం చేసిన వీఆర్వో సస్పెండ్ చేయాలి

## .ఆదోని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్

**మంత్రాలయం : ప్రతినిధి మార్చి 03 (రిపబ్లిక్ న్యూస్)**
మండల పరిధిలోని చిలకలడోణ గ్రామం లో సమయం పాలన మరియు అధికార దుర్వినియోగం చేస్తున్న విఆర్ఓ ప్రభాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ వీఆర్వో పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలన పాటించకుండా చిలకలడోణ లో ఉన్న గ్రామంలోని ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. విఆర్ఓ




ను వెంటనే సస్పెండ్ చేసి తగిన న్యాయం చేయాలని చిలకలడోణ ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ప్రజలు ఎన్నో సమస్యలపై వస్తుంటారని కానీ ఈయన మాత్రం అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆయనకు ఫోన్ చేసి ఫోన్ ద్వారా సార్ ఎక్కడున్నారని అడిగితే నేను ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నాను ఎందుకు నిమిత్తం వెళ్లారు సార్ మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఇష్టం సారంగా తిరుగుతున్నారని మూమెంట్ లెటర్ ఉందా అని అడగగా నీకెందుకు అంటూ అవన్నీ మీకు చెప్పాల్సిన అవసరం లేదు నిర్లక్ష్యం గా సమాధానం చెప్పుతున్నారని తెలిపారు. వీఆర్వో పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమాల్లో శక మహానంది,సల్మాన్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలిలో రుషికొండ రచ్చ

విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలే చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దాంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని కూటమి పక్షం నుంచి విమర్శలు వచ్చాయి. దానికి బొత్స బదులిస్తూ రుషికొండ భవనాల విషయంలో అవినీతి జరిగింది అన్నది కనుక ఉంటే సమగ్రమైన విచారణ జరిపించాలని సవాల్ చేశారు. తప్పు ఎవరు చేసినా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని ఆయన కోరారు. అంతే తప్ప రుషికొండ మీద అవినీతి అని చెప్పడం బురద జల్లి పోవడమేంటి అని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనంగా దానిని నిర్మించామని కూటమి ప్రభుత్వం దానిని వాడుకోలేకపోతోందని బొత్స ఎద్దేవా చేశారు. రుషికొండ మీద పర్యావరణం దెబ్బ అని అంటున్నారని అంతకు ముందు అక్కడ టూరిజం వారి హరితా భవనాలు కట్టించలేదా అని ప్రశ్నించారు. రుషికొండ భవనాలను నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని ఆయన ప్రశ్నించారు. దానికి మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ రుషికొండ భవనాలకు చెల్లింపు కాదని అదే కాంట్రాక్టర్ వేరే పనులు చేసినందున వాటికి మాత్రమే వంద కోట్లు చెల్లించామని చెప్పారు. తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు. ఇదిలా ఉంటే అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలికమైనవి అని వాటి కోసం అప్పట్లో 10 లక్షల కోట్ల రూపాయలు చెల్లించి కట్టడం ప్రజా ధనం వృధా కాదా అని బొత్స ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని కూటమి సభ్యులు నిలదీశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం శాశ్వత భవనాలు వేరే చోట టెండర్లు పిలిచినపుడు ఇవి తాత్కాలికమైనవి అవుతాయి కదా మీరే అంతా చేస్తూ చెబుతూ మమ్మల్ని అంటారేమిటి అని బొత్స అన్నారు. ఈ భవనాలూ ఉంటాయి ఆ భవనాలూ ఉంటాయి. రెండూ ప్రభుత్వానివే రెండూ శాశ్వతమైనవే అని కూటమి నుంచి మంత్రులు బదులిచారు. పెద్ద ఇల్లు చిన్న ఇల్లు మాదిరిగా ఇన్ని కట్టడాలూ ఇన్ని భవనాలూ అవసరమా అని బొత్స నిలదీశారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్ము విచ్చలవిడిగా ఖర్చు చేయడం భావ్యమా అని కూడా ప్రశ్నించారు. మరి ప్రజా వేదిక ప్రజల సొమ్ముతో కట్టినదే కదా దానిని ఎందుకు కూల్చారు అని టీడీపీ ఎమ్మెల్సీ అనూరాధ విపక్ష వైసీపీని ప్రశ్నించారు. ఇలా సభలో బడ్జెట్ మీద చర్చ కంటే ఇతర అంశాలు రాజకీయ ప్రస్తావనలు సవాళ్ళూ ప్రతిసవాళ్ళ మీదనే చర్చ సాగడం విశేషం. మరో వైపు చూస్తే సభ నుంచి బయటకు వచ్చిన బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేక మండలిలో కుప్పిగంతులు వేసిందని విమర్శించారు. అవినీతి చేశామని వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని దేని విషయంలో అవినీతి జరిగిందో విచారణ జరిపించడంలో ఎందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు.

# ఘనంగా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

## ప్రభుత్వ వైద్య శాలలో పేషెంట్స్ కు పండ్లు ఫలహారాల పంపిణి.





వెలుగోడు మార్చి 3 రిపబ్లిక్ న్యూస్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను వెలుగోడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అన్నారపు శేశిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ ను ఏర్పాటు చేసి కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ పరిధిలో మొక్కలు నాటడం తో పాటు ప్రజలకు మొక్కలను అందించారు ప్రభుత్వ వైద్యశాలలో పేషెంట్స్ కి పండుపలహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ , మాజీ సర్పంచ్ కలాం , మండ్ల శంకర్ రెడ్డి, డా జాకీర్ హుస్సేన్, సంజీవయ్య,రాము, సయ్యద్ భూపాల్ చౌదరి, సూర్య నారాయణ రెడ్డి, మద్దెల శంకర్ రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగావెలుగోడు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో , గర్భిణీ స్త్రీలకు , పేషంట్లకి, ఐ టి డి పి నాయకులు షేక్ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో , ఐ టీడీపీ సభ్యులు , ముజీబ్ , రసూల్, మనోహర్, శ్రీను , పేషంట్లకి, పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు .

## పసికందుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న

# డాక్టర్ రాకేష్ రెడ్డిపైన కేసు నమోదు చేయాలి

**డబ్బులు దండుకొని వైద్యం చేయకుండా పసికందు మృతికి కారణమైన డాక్టర్ రాకేష్ రెడ్డి తక్షణమే అరెస్టు చేయాలి**

**మధు చిన్నపిల్లల హాస్పిటల్ ను తక్షణమే సీజ్ చేయాలి**

**లేనిపక్షంలో పిడిఎస్యు-పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో మధు చిన్నపిల్ల హాస్పిటల్ ఎదుట ప్రత్యక్ష ఆందోళన సిద్ధం అవుతామని హెచ్చరించిన**

**పిడిఎస్యు అధ్యక్షులు రఫీ పి వై ఎల్ జిల్లా నాయకులు నవీన్**



నంద్యాల మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్) : నంద్యాల పట్టణంలో మధు చిన్న పిల్లల ఆస్పత్రిలో వైద్యం వికటించి పసికందు మృతి కారకులైన డాక్టర్లను కఠినంగా శిక్షించాలని పి డి ఎస్ యు అధ్యక్షులు ఎస్ ఎం డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసికందుమృతి సంఘటన పైన సమగ్ర విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న హాస్పటలకు ఎటువంటి పర్మిషన్ లేకుండా డబ్బే ధ్యేయంగా నడుపుతున్న హాస్పిటల్ పైన డి ఎం హెచ్ ఓ వత్తాసుపలుకుతున్నారని వారు ఆరోపణ చేశారు. అయితే నంద్యాల పట్టణంలో మధు చిన్న పిల్లల హాస్పిటల్లో ఈరోజు జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమని గత 21 రోజులుగా వైద్యం అందిస్తున్నామని నటిస్తూ దాదాపుగా నాలుగు లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేసి ఒక పసికందు మృతికి కారణమైనటువంటి మధు చిన్నపిల్లల హాస్పిటల్ డాక్టర్ రాకేష్ రెడ్డి ని తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. అయితే నంద్యాల పట్టణంలో రోజుకు హాస్పిటల్ పూటకు ఒక హాస్పిటల్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయంటే ప్రధాన కారణం జిల్లా వైద్యశాఖ అధికారులే అని ఆరోపించారు ఎందుకంటే కనీసం మౌలిక సదుపాయం లేకుండా పార్కింగ్ స్థలం లేకుండా ఫైర్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత కలిగినటువంటి డాక్టర్లు లేకుండా వైద్య చదువును చదువుకున్నటువంటి వాళ్ళు కాకుండా వైద్య విద్యను కొని డాక్టర్లుగా పొందినటువంటి డాక్టర్లు ఉండడం ఇటువంటి అంశాలపైన ఏమాత్రం ఆలోచన చేయకుండా ఇష్టారాజ్యంగా జిల్లా వైద్య శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడమే ప్రధాన కారణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి నంద్యాల పట్టణంలోని మధు చిన్నపిల్లల హాస్పిటల్ లో పసికందు మృతి పై సమగ్ర విచారణ జరిపించి డాక్టర్ రాకేష్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేసి హాస్పిటల్లో సీడ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాకాకుండా ఈ సమస్యను తప్పుదో పట్టించేందుకు డిఎంహెచ్ఓ పై స్థాయి అధికారులు ప్రయత్నం చేసి డాక్టర్ రాకేష్ దగ్గర నుండి మూడు పూలు తీసుకొని ఆ పసికందు మృతి పైన ఎటువంటి విచారణ చేయకపోతే పిడిఎస్యు పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. నంద్యాల పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్లో దందా కొనసాగుతున్నప్పటికీ, విచ్చలవిడిగా ఓ పిల్ల పేరుతో వివిధ రకాల టెస్టుల పేరుతో స్కానింగ్ లో పేరుతో డబ్బులు వసూలు చేస్తు పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పిలుస్తున్నటువంటి ప్రైవేట్ హాస్పిటల్ లో పైన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నినెత్తినట్టుగా వ్యవహరిస్తున్నటువంటి డిఎంహెచ్ఓ పైన జిల్లా వైద్యశాఖ అధికారుల పైన విచారణ చేపట్టి ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ గారి రంగ ప్రవేశం చేసి ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్నటువంటి నిలువు దోపిడీ పైన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేట్ డాక్టర్లపైన ఎందుకంత ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే రాకేష్ రెడ్డి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి హాస్పిటల్లో సీజ్ చేయాలి రాకేష్ రెడ్డి అరెస్ట్ చేయాలి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

# సైనికులకు నంద్యాల ఐఎంఏ ఉచిత వైద్య సేవలు

## ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

### పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స గొప్పవరం: ఎన్ఎండి ఫయాజ్.




**ఉచిత వినికిడి యంత్రాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫయాజ్**

నంద్యాల మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్) :
నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో సోమవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో "వీర సైనికునికి వందనం" పేరిట సైనికులకు, సైనికుల కుటుంబాలకు నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఉచిత వైద్య సేవా కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లాంచనంగా ప్రారంభించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం మరియు సైనికులకు సేవా కార్యక్రమాల ప్రారంభోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, గౌరవ అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్. ఎం. డి.ఫయాజ్, ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ పుట్టుకతో వచ్చే వినికిడి సమస్య కు తమ ఆసుపత్రిలో చేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సల గురించి వివరించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల వైద్యులు ఆర్మీ,నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఓ పి డి సేవలు అందించడానికి ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ దృష్టికి తీసుకువెళ్లి నంద్యాల స్ఫూర్తిగా దేశవ్యాప్తంగా వైద్యులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి 8 లక్షల రూపాయల విలువచేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు మధుమణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ నంద్యాలలో 150 మందికి చేయడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్ మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్నవారి సంఖ్య ప్రతియేటా పెరుగుతున్నదని, దాదాపు ప్రతి సంవత్సరం లక్ష మంది వినికిడి లోపంతో దేశంలో పుడుతున్నారని,మన రాష్ట్రంలో లక్షల రూపాయలు వెచ్చించి వీరికి అవసరమైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో ఈ శస్త్ర చికిత్సలు రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా మధుమణి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం హర్షనీయ మన్నారు. డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ సైన్యంలో, నావిక,వాయు దళాలలో ప్రస్తుతం పనిచేస్తున్న సైనికులకు,వారి కుటుంబ సభ్యులకు నంద్యాలలో ఉన్న ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఓపిడి ఉచిత సేవలు వీర సైనికునికి వందనం, సెల్యూట్ టు సోల్జర్ అన్న పేరు మీద ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. సైనికులు దేశ రక్షణలో చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతా పూర్వకంగా నంద్యాల వైద్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీనికి సంబంధించిన వివరాలు అన్ని ఆసుపత్రులలో ఓ పి డి విభాగంలో ఉంచడం జరుగుతుందన్నారు. సైనికులు వారి కుటుంబ సభ్యులు ఈ చిరు సేవా కార్యక్రమాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఆసుపత్రులలో ప్రదర్శించే ఈ సేవా కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో కూడిన వాల్ పోస్టర్ లను డాక్టర్ బైరెడ్డి శబరి,ఎన్.ఎమ్.డి.ఫయాజ్,డాక్టర్ రవి కృష్ణ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మధుమణి చారిటబుల్ సొసైటీ తరఫున ఎంపీ బైరెడ్డి శబరి,ఎన్.ఎం.డి ఫయాజ్ చేతుల మీదుగా వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉచితంగా చేసే వినికిడి పరీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మాధవి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ కార్తీక్ డాక్టర్ పెసల సునీత, ఆడియాలజిస్ట్ మస్తానయ్య, అధిక సంఖ్యలో కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు చేయించుకున్న బాలలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.**



కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

1) వాట్సాప్ లో తెలియని వ్యక్తులు లింక్ పంపారు. లింక్ ను క్లిక్ చేసిన తర్వాత స్టాక్ ఇన్విస్టిమెంట్ అని, బ్లాక్ ట్రేడింగ్ అని, %ఖూా% సబ్ స్క్రిప్సన్ వంటి వాటితో నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని చెప్పి రూ. 42 లక్షలు కట్టించుకుని డబల్ చేసి రెట్టింపు మొత్తం ఇస్తామని చెప్పి సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఒక బాధితురాలు ఫిర్యాదు చేశారు.

2) నా చిన్న కుమార్తె మరియు పెద్ద కుమార్తె , అల్లుడు ఆస్తి కోసం , పెన్షన్ కొరకు చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, గఫూర్ నగర్ కు చెందిన ఎస్. సుబ్బారావు ఫిర్యాదు చేశారు.

3) 30 గొర్రెలు దొంగతనం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని సి. బెళగల్ మండలం, పోలుకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు.

4) ఇంటికి రస్తా ఇవ్వకుండా ఇంటిని నిర్మిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పులికొండ గ్రామానికి చెందిన పత్తికొండ మండలం కు చెందిన బోయ లక్ష్మీ ఫిర్యాదు చేశారు.

5) ఇంటి ప్రక్కన కొందరు వ్యక్తులు కలిసి స్థలాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని నందవరం మండలం, నందవరం గ్రామానికి చెందిన సావిత్రమ్మ ఫిర్యాదు చేశారు.

6) అమడ గుంట్లగ్రామంలోని 6 ఎకరాల పొలాన్ని దస్తగిరి అనే వ్యక్తి కౌలుకు తీసుకొని కౌలు డబ్బులు ఇవ్వడం లేదని కర్నూలు , వెంకటరమణ కాలనీకి చెందిన ప్రభావతమ్మఫిర్యాదు చేశారు.

7) కుమారుడు కనిపించడం లేదని ఎమ్మిగనూరు మండలం, కందనాతి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి ఫిర్యాదు చేశారు.

8) ఇంటి వెనకాల ఉన్న 4 దోను పైపులు పగులకొట్టిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని మద్దికెర మండలంకు చెందిన టైలర్ గిడ్డయ్య ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

## మంచినీటి బోరు మరమ్మత్తులు



మహానంది, మార్చి 3,(రిపబ్లిక్ న్యూస్):మహానంది మండలం మసీదుపురంలో 4 నెలల నుంచి ఎస్సీ కాలనీలో మంచినీటి బోరు చెడిపోయింది. విషయం తెలుసుకున్న టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అధికారులకు ఫోన్ చేసి త్వరగా రిపేర్ చేయాలని ఆదేశించారు. స్పందించిన అధికారులు సోమవారం బోరుకు రిపేరు చేశారని గ్రామస్థులు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మహానంది, మార్చి 3 (రిపబ్లిక్ న్యూస్):
శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల టీడీపీ అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మహానంది మండలంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ నందు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసారు. అనంతరం మండలంలో ఎమ్మెల్యే చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నేతలకు వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, తెలుగు గంగ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చింతం క్రాంతికుమార్ యాదవ్, సి. వి.సుదర్శన్ రెడ్డి, పి.వెంకట రాజు, జి.లక్ష్మి నారాయణ యాదవ్, మహిళా విభాగం నాయకురాలు మూలస్థానం. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో మహాశివరాత్రి ఆదాయం రూ.58 లక్షలు



మహానంది, మార్చి3, (రిపబ్లిక్ న్యూస్):
ఆరు రోజుల పాటు మహానంది క్షేత్రంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.58 లక్షలు ఆదాయం లభించినట్లు ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గతేడాది రూ.56లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది రూ.2 లక్షలు అదనంగా వచ్చినట్లు చెప్పారు. అందరి సహకారంతో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. అన్ని శాఖల అధికారులు సహకరించారని వివరించారు. కార్యక్రమంలో ఏఈవో మధు, వేద పండితులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నన్నూరు శ్రీ మాతా మారెమ్మ ద్వాజస్థంభ ప్రతిష్ట మహోత్సవం



**ఓర్వకల్లు:: ప్రతినిధి మార్చి 0 3 ( రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలపరిధిలోని నన్నూరు గ్రామంలో వెలిసిన శ్రీ మాతా మారెమ్మ దేవాలయ ద్వాజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంగ్రామపెద్దలు మాతా మారెమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు గత మూడురోజులుగా అమ్మవారికి విశేష పూజలు హెూమము నిర్వహించారు అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు టీడీపీ బీసీ సెల్ నాయకులు తలారి విజేయుడు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నా ప్రసాద వితరణచేశారు ఈ కార్యక్రమంలోతహసీల్దార్ విద్యాసాగర్ ఎంపీడీఓ శ్రీనివాసులు టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి క్రిష్ణరెడ్డి ప్రతాప్ రెడ్డి షాంశుద్దీన్ దాసరి శేఖర్ సుంకులమ్మ పూజారి జయ్యన్నగ్రామస్థులు పాల్గొన్నారు

# పంచాయతీ నిధులు లేక అప్పులు...

# కార్యదర్శుల తిప్పలు..!!




**-మెయింటెనెన్స్ ఖర్చులపై తరజన భజన -పంచాయతీలలో పైసలు లేక ఇక్కట్లు**

**-సొంతగా ఎంతకాలం భరించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :–**

పంచాయతీల్లో డబ్బుల కటకటఉమ్మడి జిల్లాలో రూ. కోట్లలో బకాయిలుఒక్కో పంచాయతీకి రూ. లక్ష నుంచి 5లక్షల దాకా..పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలూ పెండింగ్వర్షాకాలం మరింత సమస్యలు వచ్చే అవకాశంగ్రామ పంచాయతీలు నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లోకొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికే చేపట్టిన పనులకు బిల్లులురాక కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారు. కనీసంపారిశుధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడాపంచాయతీల్లో చిల్లిగవ్వ కూడా లేదు. సర్పంచుల పదవీకాలంముగిసి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లిన పంచాయతీలకుఇప్పుడు ఈ ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది.

పాలకవర్గాలు లేని పంచాయితీల్లో బాధ్యతల భారంకార్యదర్శులకు గుదిబండగా మారింది. ప్రస్తుతం పంచాయతీపాలనలో తామే కీలకం కావడంతో కార్యదర్శులు అడకత్తెరలోపోకచెక్కలా నలిగిపోతున్నారు. ఆర్థిక ఇబ్బందులతోసతమతమవుతున్నారు. పంచాయతీల్లో పనులకు అవసరమైననిధులు లేక సొంతంగా ఇంకెంతకాలం ఖర్చులు భరించాలోతెలియక తల పట్టుకుంటున్నారు. ప్రత్యేక ఏర్పాట్లకు నిధులుతప్ప నిసరి ఈ పరిస్థితి మునిగే నక్కపై తాటి పండులా,మారడం ఉందని

కార్యదర్శులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని. బజర్ హత్నూర్, ఇచ్చోడ,గుడి హత్నూర్, సిరికొండ,బోథ్, నేరడిగొండ, మండలాల గ్రామాల పంచాయతీ పాలకవర్గాల పదవీకాలంముగిసినప్పటి నుంచి పలనాపరమైన భారమంతా కార్యదర్శులు,భరిస్తున్నారు. పంచాయతీలో ప్రతి పని అర్థికపరమైన అంశమేకావడంతో నిధులు కొరత కార్యదర్శులకు తలనొప్పి,వ్యవహారమవుతుంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచిసకాలంలో నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో గ్రామపంచాయతీ కార్యదర్శులుసతమవుతమవుతున్నారు.పంచాయతీల లో నిధులు లేక కార్యదర్శులే 6 నెలలుగా ఆర్థికభారాన్ని మోస్తున్నారు. ట్రాక్టర్లకు డీజిల్ 6 త్రీ%, తో పాటుమరమ్మతులు పైపులైన్, మరమ్మత్తులు ఇలా ప్రతిపనికిదిక్కులు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది.. బాధ్యత భారంతోసతమతం,, పంచాయితీ పాలన భారం అంతా పంచాయతీకార్యదర్శులపైనే పడుతుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలోపాటు మరమ్మత్తు పనులు నిర్వాహన బాధ్యత సిబ్బంది జీతాలు,పన్నుల వసూలు, ఆదాయ వ్యయం లావాదేవీలు నెలవారిచెల్లింపులు తదితర విషయాలన్నీ పంచాయతీకార్యదర్శులు పర్యావేక్షించాల్సి, వస్తుంది దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులుచేసి జిపి, బాధ్యత నిర్వహిస్తూ ఉన్నారు. పంచాయతీల స్థాయినిబట్టి నెలకు 50 వేల నుండి 70 వేల నుంచిలక్షల్లో, నిధులు అవసరం గత కొంతకాలంగా ఈ భారం అంతాపంచాయతీ కార్యదర్శులు మేనేజ్ చేయాల్సి వస్తోంది ఆర్థికఇబ్బందులపై పలుమార్లు ఉన్నతాధికారులకు, విన్నవించినఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోతున్నారు.గత్యంతరం లేక చాలాచోట్ల కార్యదర్శులు, సొంతగా డబ్బులనువెచ్చిస్తున్నారు. జిపి కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలురాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయడానికికార్యదర్శులు పడుతున్న ఇబ్బందులు ఎన్నో గ్రామపంచాయతీలపాలకవర్గాల పదవీకాలం ముగిసి 6 నెలలు గడిచిపోయింది.ప్రత్యేక అధికారులు ఉన్న లేనట్లుగానే,, వ్యవహరిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయికేంద్ర ఆర్థిక సంఘం నిధులు 8 నెలల నుంచి ఆర్థిక సంఘంనిధులు కొన్ని నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు.దీంతో పంచాయతీల

నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయింది.గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే పంచాయతీకార్యదర్శులు, నిత్యం ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు.గతంలో గ్రామాల అభివృద్ధి పనులతో పాటు మరమ్మత్తుతదితర వ్యవహారమంతా సర్పంచులు వార్డ్ మెంబర్లుచూసుకునేవారు. గత జనవరి, నెలాఖరులో పంచాయతీపాలకవర్గం పదవి కాలం ముగియగా ప్రభుత్వం ప్రత్యేకఅధికారులను, నియమించింది ఇతర శాఖలో కీలకంగా ఉన్న,,గెజిటెడ్,, అధికారులను అదనపు బాధ్యతలు అప్పగించడంతోవారు తీరక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు.కార్యదర్శులకు సలహాలు సూచనలుఇవ్వడానికి పరిమితం అవుతున్నారు,, నిలిచిపోయిన నిధులు.. గ్రామపంచాయతీలకు రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనిధులు నిలిచిపోయాయి ట్రాక్టర్కు అవసరమైన డీజిల్, తోపాటు పల్లె ప్రకృతి, పనులు పారిశుద్ధ్య నిర్వహణ సగ్రిగేషన్షెడ్లు, చెత్త డంపింగ్ యార్డులు స్మశాన వాటిక, నిర్వహణవాటర్ ట్యాంకుల క్లోరినేషన్, బాధ్యతలను పంచాయతీకార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులురాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు కొన్ని నెలల నుంచిపంచాయతీలకు రావడం లేదు దీంతో గ్రామం పంచాయతీలఖాతాల్లో నిధులు కొరత ఏర్పడింది జిపి కార్మికుల జీతాలుఇవ్వలేక ట్రాక్టర్ల, నెలవారీ కిస్తీలు,, కట్టలేక కార్యదర్శులు, నానఇబ్బందులు పడుతున్నారు. వసూలైన పన్నులు ఇతర ఆదాయంసాధారణ ఖర్చులకే సరిపోవడం లేదు, ఏదైనా మరమ్మత్తులుఅత్యవసరాలకు పంచాయతీకార్యదర్శులు తమ జేబు నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితినెలకొంది ఇటు పాలకవర్గాలు లేక నిధులు రాక అటు ప్రత్యేకఅధికారులు వ ట్టి ం చ ు కో క , ఆ డ క త్తె ర లో ప్రా క చెక్కలకార్యదర్శిలు,,నలిగిపోతున్నారు. మరోవైపు, పండగలుసమీపిస్తుండగా ఏర్పాట్ల కోసం నిధులు అవసరం ఏం చేయాలోతెలియక కార్యదర్శులు అయోమయం చెందుతున్నారు. కనుకకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ విషయమై దృష్టిలో పెట్టుకొనిపంచాయితీ నిధులను వెంటనే విడుదల చేస్తే గ్రామాలుపట్టణాలు అభివృద్ధి ముమ్మరంగా కొనసాగే అవకాశం ఉంది,కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేయాలనికార్యదర్శులు కోరుతున్నారు.పట్టుకుంటున్నారు.

# లక్షలు వెచించి లక్షణంగా వదిలేశారు..

**ఎండిపోయిన ప్రకృతివనం**

**అధికారుల నిర్లక్ష్యమే కారణం..?**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

గ్రామీణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు,ఏర్పాటుచేసిన ప్రకృతి వనాల నిర్వహణ సరిగ్గా లేక పల్లె ప్రకృతివనాలుఎండిపోతున్నాయి. నేరడిగొండ మండలంలోని లఖంపూర్ లో ఏర్పాటు చేసిన పల్లె



ప్రకృతి వనం కళావిహీనంగా దర్శనమిస్తోంది.గత ప్రభుత్వహయాంలో లక్షలు ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయగా ప్రస్తుతం వనంలో మొక్కలేం కనిపించడం లేదు,బోర్డు సైతం కిందపడిపోయింది.లక్షలు వెచించి లక్ష లక్షణంగా వదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# నిరంతర కఠోర శ్రమ వల్ల ఉన్నత స్థాయి క్రీడల్లో రాణించవచ్చు



**- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.**

**రాష్ట్రస్థాయి క్రీడల్లో పథకాలు సాధించిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**

**ఒక బంగారు, ఒక కాంస్య, 8 రజత సాధించిన ఏడుగురు సిబ్బంది.**

**భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించే దిశగా కృషి చేయాలని సిబ్బందికి సూచన.**

**శాలువాతో సత్కరించి, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**

**8 అంశాలు 10 పథకాలు సాధించిన సిబ్బంది.**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 ప్ర(జా రిపబ్లిక్ న్యూస్) :-**

మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలు రెండు నెలల పాటు కరీంనగర్ నందు జరిగిన సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా నుండి పాల్గొన్న పోలీసు సిబ్బందికి 8 రంగాలలో 10 పథకాలను సాధించి జిల్లా కీర్తిని పెంపొందించడం జరిగింది. ఈ పది పథకాలను ఏడుగురు సిబ్బంది సాధించడం హర్షనీయం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో సిబ్బందిని ఆహ్వానించి సాధించిన పథకాలను ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరంగా కఠోర శ్రమ వల్ల భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించవచ్చు అని సిబ్బందికి తెలియజేశారు. 7 గురు సిబ్బంది సాధించిన పథకాలు పోటీ చేసిన అంశాల వివరాలు.

1) ఏ రూప - ఉమెన్ కానిస్టేబుల్ జైనథ్ పోలీస్ స్టేషన్ - యోగ లో- రాష్ట్రస్థాయిలో బంగారు పతకం.

2) పి మీర్ సింగ్ - కాంస్య పథకం - రెజ్లింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

3) కె ముఖేష్ కుమార్ - 2 రజత పథకాలు - కరాటే మరియు కుమటో - ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్.

4) ఏ రుచిత - రజత పథకం - జావలిన్ త్రో - ఏ ఆర్ హెడ్ కోటర్స్.

5) పి మీర్ సింగ్ - రజత పథకం - వెయిట్ లిఫ్టింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

6) ఎండి నస్మోద్దీన్ - రజత పథకం - వెయిట్ లిఫ్టింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

7) పి పూజ - 2 రజత పథకాలు - 4 %ఇ% 100 రిలే మరియు 200%ఎ% పరుగు - ఏఆర్ హెడ్ కోటర్స్.

8) ఏం రోహిణి - రజత పథకం - 4 %ఇ% 100 రిలే - ఏఆర్ హెడ్ కోటర్స్.

ఈ అంశాలలో ఏడుగురు సిబ్బంది 10 పథకాలను సాధించడం జరిగింది. సిబ్బంది అందరూ ప్రతి రోజు వ్యాయామం చేస్తూ, వారు సాధించిన అంశాలలో మరింతగా శ్రమిస్తూ మరిన్ని ఉన్నత స్థాయి పథకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలతో

# బలవంతపు కొనుగోళ్లు

**“మీడియా తో బలవంతం పెట్టడం లేదంటూనే మరోవైపు కచ్చితంగా ప్రతి ఒక్కరితో ఉత్పత్తులు కొనుగోలు చెపించాలి అని హుకుం చేస్తున్న పి డి’**

**“పట్టాన పేదరిక నిర్మూలన నా లేక కల్పన నా”**

**“మహిళ మార్ట్ పేరుతో జరిగిన దోపిడీ కి తెర పడకముందే మరో యాప్ తో దోపిడీ కి యత్నం”**

**.గిన్నిస్ రికార్డు కోసం పొదుపు మహిళలపై వేధింపులు.**







కర్నూలు ప్రతినిధి మార్చి 03: (రిపబ్లిక్ న్యూస్) కూలి నాలి చేసుకుంటూ చిరు వ్యాపారాలు చేసుకుంటూ చాలీచాలని ఆదాయంతో పొదుపులు చేసుకొని వాటి ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనే పొదుపు మహిళలతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా వారు తాము నిర్దేశించిన ఒక యాప్ ద్వారా వస్తువులు కొనుగోలు చేయాలి అని బలవంతానికి దిగారు వివరాల్లోకి వెళితే “ వావ్ జీని “ అనే ఒక యాప్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నడుపబడుతుందని ఇందులో జిల్లాల వారీగా పొదుపు సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఆయా జిల్లాల ద్వారా మెప్మ పిడి ద్వారా సి ఏం ఏం , సి ఒ,ఆర్ పి లను పురమాయించి ఒక్కో ఆర్ పి తమ సంఘం లో ఉన్న 25 గ్రూపుల ద్వారా కచ్చితంగా ఒక్కో గ్రూప్ కనీసం ఒక ఉత్పత్తి అయిన కొనవలసిందే అని కండిషన్ ను పెట్టీ విపరీతంగా ఆర్ పి లను వత్తిడి చేస్తున్నారు దీనితో ఆర్ పి లు తమ వద్ద ఉన్న 25 సంఘాల పొదుపు మహిళలను ఖచ్చితంగా కోనవలసిందే లేదంటే తమ ఉద్యోగాలు పోతాయంటు బెదిరింపులకు పాల్పడుతున్నారు ఇక ఉత్పత్తుల విషయానికి వస్తె కర్నూలు జిల్లాకు సంబంధించి కేవలం నాలుగు ఉత్పత్తులు మాత్రమే ఉన్నాయి అవి డోర్ మాట్ లు,క్యాండిల్ ,జుట్ బ్యాగ్,ఇవి 120 రు నుండి 160 రు వరకు ఉన్నాయి ఇవి పొదుపు మహిళలకు ఎంత వరకు ఉపయోగపడతాయి వీటి ఆవశ్యకత ఎంత ఉంది అనే విషయాల్ని పట్టించుకోకుండా అవసరం ఉన్న లేకున్నా కొనాలి అంటూ వత్తిళ్లు చేస్తున్నారని పొదుపు మహిళలు వాపోతున్నారు ఇక కొందరు ఆర్ పి లు పై అధికారుల వత్తిళ్లు తట్టుకోలేక ఆప్ ద్వారా కొనుగోళ్లు తమ సొంత డబ్బులు పెట్టీ పొదుపు మహిళల మొబైల్ నెంబర్ల ద్వారా లాగిన్ అయి వస్తువులు కొనుగోళ్లు చేస్తున్నారు అయిన యాప్ లోని సాంకేతిక లోపల ద్వారా చాలా వరకు డబ్బులు డెబిట్ అయిన అందులో పేమెంట్ కాలేదు వస్తువులు బుక్ కాలేదు అని చూపిస్తుంది దీనితో డబ్బులు డెబిట్ అయిన వస్తువులు బుక్ కాకపోవడం పై ఆర్ పి లు పొదుపు మహిళలు ఆందోళన చెందుతున్నారు ఈ వావ్ జిని యాప్ పూర్తి స్థాయిలో డెవలప్మెంట్ కాలేదు అందులో ఆప్ కు సంబంధించి చాలా అవకతవకలు ఉన్నాయి సరైన సమాచారం లేదు.ఇన్ని జరుగుతున్నా పి డి మాత్రం గిన్నిస్ రికార్డు లో కోసం కచ్చితంగా చేయవలసిందే అంటూ వత్తిడి చేస్తున్నారు అలాగే ఇదే విషయమై కొందరు విలేకరుల మెమ్మ పి డి ను వివరణ కోరగా మేము ఎవరిని కచ్చితంగా కొనాలి అంటూ బలవంతం చేయడం లేదని ఎవరికి అవసరం ఉంటే వారు తీసుకోవచ్చని అయిన కూడా పొదుపు సంఘాలు చేసిన ఉత్పత్తులు కాబట్టి కొంటే ఏమవుతుంది మేము కూడా గిన్నిస్ రికార్డుకు అర్హులమవుతాము కదా అంటూ చెప్పకనే బలవంతం పెడుతున్నట్టు చెప్పింది మరి గిన్నిస్ రికార్డు కొరకు అవసరం ఉన్నా లేకున్నా పొదుపు మహిళలు కొనాలా వద్దా అనే దేశం గా మారింది దీనిపై సమగ్ర విచారణ జరిపించి సరైన అవగాహన కల్పించి అవసరం ఉన్నవారితో ఉత్పత్తులను కొనుగోలు చేస్తే అందరికీ బాగుంటుందని పొదుపు మహిళలు వాపోతున్నారు అలాగే మహిళా మాటు పేరుతో మా దగ్గర ఆర్పీలు సేవలు డబ్బులు వసూలు చేశారని వాటికి సంబంధించి ఇంతవరకు ఎటువంటి వివరాలు తెలియదని అప్పట్లో కూడా కచ్చితంగా సరుకులు అక్కడే కొనాలి అని బలవంతపు కొనుగోలు చేపించారని పొదుపు చేసుకుని జీవితం సాగించి పిల్లాపాపలను పోషించుకునేదే కష్టంగా ఉన్న ఈ తరుణంలో ఇలాంటివి పొదుపు మహిళలపై రుద్దడం ఎంతవరకు సమంజసం అని బలవంతపు కొనుగోలు ఇకనైనా ఆపాలని ఇష్టం ఉంటే తామే తీసుకుంటామని పొదుపు మహిళలు వాపోతున్నారు

# పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ కు 196 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, మార్చి, 03, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయని... సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నంద్యాల, ఆత్మకూరు, డోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ల లాగిన్ లలో 8, డోన్ ఆర్డిఓ లాగిన్ లో 4, డిఐజి లాగిన్ లో 3, డీఎస్ఓ లాగిన్ లో 3, డిపిఓ లాగిన్ లో 2 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఎ లో వున్న 37 దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న 4 రీ ఓపెన్ ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలకు రెవిన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) దొర్నిపాడు మండలం గుండుపాపుల గ్రామ కాపురస్తురాలు రజినీ తనకు వివాహమై ఏడు సంవత్సరాలు అయిందనీ నా భర్త ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో మరణించాడని తనకు మూడు సంవత్సరాల కొడుకు ఉన్నాడని జీవనాధారం కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు

2) నందికొట్కూరు మండల కేంద్రంలోని ఎబిఎం పాలెంకు చెందిన రాజేంద్ర ప్రసాద్ తనకు మద్దిగట్ల గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 58 లో 3.50 ఎకరాల భూమి పూర్వపు పెద్దల నుండి సాగులో ఉందని ఇందుకు సంబంధించి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) పగిద్యాల మండలం ఎన్.ఘణపురం గ్రామానికి చెందిన శివలీల తనకు పోలియో వలన రెండు కాళ్ళ లేవని ఎలాంటి ఆధారం లేని నాకు మూడు చక్రాల బండిని మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 196 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 72 ఫిర్యాదులు

### విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు







నంద్యాల క్రైం, మార్చి 3, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పశువులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించండి.

### -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.



కర్నూలు ప్రతినిధి మార్చి 03:(రిపబ్లిక్ న్యూస్):పశువులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకము" వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తారీకు నుండి 30 వ తారీకు వరకు "జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకము" లో భాగంగా గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల వల్లన కలిగే లాభాలను గురించి, నివారణ మరియు నియంత్రణ గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరంగా తెలియజేసి పశువులు వ్యాధి బారిన పడకుండా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

## పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న 6 మంది విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లు అందచేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ప్రతినిధి మార్చి 03:- (రిపబ్లిక్ న్యూస్):**పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న 6 మంది విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ల్యాప్ టాప్ లను అందచేశారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 6 ల్యాప్ టాప్ లను కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేసిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు ల్యాప్ టాప్ లను మంజూరు చేస్తోందన్నారు.. ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు...ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నత స్థానం చేరుకునేందుకు కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... ఈ సందర్భంగా స్థానిక ప్రకాష్ నగర్ లో నివాసం ఉన్న హకీమ్, రేష్మా ల కుమారుడు ఉమర్ కి ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ గారికి అర్జీ సమర్పించగా.. కలెక్టర్ వెంటనే స్పందించి విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులతో మాట్లాడి తక్షణమే వీల్ చైర్ ఇప్పించారు..విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం అన్ని జిల్లా కార్యాలయాలో ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని, డిపీఓ, డిఈఓ కార్యాలయాలలో మాత్రం ఇంకా ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు..



# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా










నంద్యాల ప్రతినిధి , మార్చి, 03, రిపబ్లిక్ న్యూస్ :- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు చక్రాల సైకిళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్ధిదారులకు వీల్ చైర్ లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా వికలాంగులకు వీల్ చైర్లు, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను కలెక్టర్ పంపిణీ చేసారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వీల్ చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న ఐదు మంది వికలాంగుల లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వీల్ చైర్ 8000 రూపాయల విలువగల 5 వీల్ చైర్లను ఐదు మంది వికలాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. అలాగే ఆరు మంది దివ్యాంగ విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇకనుండి వీల్ చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వీల్ చైర్ లను ఇంటి వద్దనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వికలాంగుల సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతోందని... ఈ మేరకు అన్ని మండలాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేస్తానని జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేసారు.

# వేసవిలో త్రాగునీటి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### సర్వేలను వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల ప్రతినిది, మార్చి, 03, రిపబ్లిక్ న్యూస్ :- వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడినిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు బోర్ వెల్స్ డీపనింగ్, ఫ్లషింగ్, పైప్ లైన్ల మరమ్మత్తులను చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చేపట్టిన పి4 సర్వే 15 శాతం పెండింగ్లో ఉందని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న 38 శాతం ఎంఎస్ఎంఈ సర్వేతో పాటు వర్క్ ఫ్రం హెూం, మిస్సింగ్ ఎంప్లాయిస్, మిస్సింగ్ సిటిజన్ హౌస్ హెూల్డ్ డేటా, చైల్డ్ ఆధార్ అప్డేట్ తదితర సర్వేలన్నీ నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. సిరివెళ్ల మండలంలో అన్ని పారామీటర్ల సర్వేలో వెనుకబడి ఉందని పనితీరు మెరుగుపరుచుకుని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఖచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో పిల్లల ఆరోగ్యం సరిగా చూసుకోవడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారానికి తాసిల్దార్లు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ టాక్స్ సరైన పద్దుకు జమచేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి, మార్చి 03, రిపబ్లిక్ న్యూస్ :-** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి మినహాయింపయ్యే సర్వీస్ టాక్స్ సరైన పద్దు క్రింద జమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈఎస్ఐ (సర్వీస్ టాక్స్) మినహాయింపు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి ప్రతి నెల సర్వీస్ టాక్స్ చెలిస్తున్నారా లేదా ? ఒకవేళ మినహాయింపు అయ్యే ఈఎస్ఐ సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన ఉండాలన్నారు. సర్వీసు టాక్స్ చెల్లించడం ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే సోమవారం అన్ని శాఖల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలతో హాజరు కావడంతోపాటు సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే విషయాలపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి వారిని ఈఎస్ఐలో నమోదయ్యే విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ దుర్గ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com